01ATP07FFF.qxd:01ATP07FFF.qxd 08/09/22 11:10 PM Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 08 సెప్టెంబర్ 2022 | పేజీలు : 04


# వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-కలెక్టర్ బసంత్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ అనుబంధరంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చ కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పి ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి, అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, టెక్నాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు పంట సాగుపై ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు, అదికారులు తగిన సూచనలు అందిస్తూ, ప్రభుత్వం అందిస్తున్నటువంటి ప్రోత్సాహకాలను తెలియపరుస్తూ రైతులను చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయం సమకూరే పంటలపై దృష్టి సారించాలని, తక్కువ దరకే వ్యవసాయ ఉపకరణాలు సమకూర్చే వైఎస్ఆర్ యంత్రసేవ పథకంను రైతులు సద్వినియోగం చేసుకునే విధంగా అవకాశాలు కల్పించాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల భాగస్వామ్య పక్షాల ముఖాముఖి చర్చల ద్వారా రైతులకు రాష్ట్ర స్థాయిలో మిషన్ పాలసీలను తయారు చేసేందుకు ఎంతో ఉపయోగకంగా ఉంటుందన్నారు. శాస్త్రవేత్తల నుండి తీసుకుంటున్న ఫీడ్ బ్యాక్‌ను రాష్ట్ర వ్యవసాయ మిషన్‌కి ఇవ్వగలిగితే రాష్ట్ర స్థాయిలో మంచి ప్రణాళికలు రూపొందించేందుకు వీలుకలుగుతుందన్నారు. జిల్లాలో వివిధ రంగాలలో 280 ఖాళీలు ఉన్నాయని, వాటి బర్తీకి రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. నియోజకవర్గంకు 500 బోర్లు వేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. త్వరలోనే ఆదేశాలు రావడం జరుగుతుందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో మంచి ఫలితాలు సాధించిన రైతుల అనుభవాలను సమావేశంలో చర్చించారు.

# బిటిపి నీరంతా వృథా..

**పాలకుల నిర్లక్ష్య వైఖరే కారణం**

**- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు**



అధికారులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



బైరవాని తిప్ప ప్రాజెక్టును పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

పాలకుల అసమర్థత, అధికారుల నిర్లక్ష్యం వల్ల బైరవానితిప్ప ప్రాజెక్టు నుంచి 12 టీఎంసీల నీరు వృథాగా దిగువకు పోయిందని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గుమ్మఘట్ట టీడీపీ నాయకులు, రైతులతో కలిసి బుధవారం ఆయన బైరవాని తిప్ప జలాశయాన్ని సందర్శించారు. తొలుత ప్రాజెక్టు అతిథిగృహం ఆవరణంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. రెండు నెలల నుంచి నిండు కుండలా ఉన్న బిటిపి ప్రాజెక్టు నీటిని వ్యవసాయానికి సద్వినియోగం చేయడంలో అధికారులు విఫలం చెందారన్నారు. కర్ణాటక ప్రాంతం నుంచి బిటిపిలోకి చేరుతున్న వరద నీటి ప్రవాహాన్ని ముందుగానే అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. మూడేళ్లుగా బిటిపి మరమ్మత్తులపై అధికారులు, ప్రజాప్రతినిధులు కనీసం శ్రద్ధ చూపడం లేదన్నారు. గత సంవత్సరం ఎడమ కాలువ కింద అరకొరగా ఆయకట్టుకు సాగు నీరు అందించి, చేతులు దులుపుకొన్నారన్నారు. కాలువల నిర్వహణ లోపం వల్ల చివరి ఆయకట్టుకు సక్రమంగా నీటిని అందించలేదని ఆరోపించారు. 14వ డిస్ట్రిబ్యూటర్ వద్ద కాలువకు గండిపడి నీరు వృథా అయ్యాయన్నారు. ఎడమ, కుడి కాలవ ద్వారా నీటిని విడుదల చేయడానికి అవకాశం ఉన్నా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పట్టించుకోకపోవడం బాధ్యతా రాహిత్యమేనన్నారు. దాదాపు 12 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించడానికి వీలున్న ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేని కారణంగా నీరంతా వృథ్వా అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రాంతంలో అధిక వర్షాల వల్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బిటిపికి నీరు చేయడం ఆనందదాయకమన్నారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం ఎమ్మెల్యేలు కాపు రామచంద్రారెడ్డి, ఉషాశ్రీ చరణ్ పోటీపడి గంగపూజలు చేశారే కానీ, చెరువుకు నీటిని విడుదల చేయడంలో అలసత్వం వహించారన్నారు. వృథాగా పోతున్న నీటిని సద్వినియోగం చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గు చేటన్నారు. జైకా నిధులతో 2012 నుంచి కాలువల మరమ్మత్తులు జరిగాయని తెలిపారు. మూడేళ్లుగా కాలువల నిర్వహణ లోపం వల్ల అవి ప్రస్తుతం ముళ్ల పొదలతో నిండిపోయాయన్నారు. ప్రమాదకర స్థితిలో బిటిపి కుడి, ఎడమ కాలువలు ఉన్నాయన్నారు. పూర్తి స్థాయిలో నీళ్లున్నా ఖరీఫ్‌లో రైతులకు సాగు నీరు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రబీలో రైతులకు సాగు నీరు అం దించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు విజయలక్ష్మి, నాగరాజు, మండల నాయకులు కాలవ సన్నన్న, దానవేంద్ర, సదాశివ, కెపి దొడ్డి నాగరాజు, బిటిపి మూర్తి, రంగ స్వాము, సంజీవ, మోహన్‌రంగ, గంగాధర్, చిన్నికృష్ణ, జయరాంరెడ్డి, అంజి, రాముడు, సాంబశివ, తిప్పేరుద్ర తదితరులు పాల్గొన్నారు.

**లోతట్టు గ్రామల ప్రజలకు**

# హెచ్చరికలు జారీ చేయండి

**- కర్ణాటక ప్రాంతాల్లో పెరుగుతున్న వర్షాలు**

**- అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి**

**- జలాశయాల వద్ద జాగ్రత్త**

**జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



పూలకుంటలో సచివాలయం రైతు భరోసా, భవనాల పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



బైరవాని తప్ప ప్రాజెక్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

**గుమ్మఘట్ట, సెప్టెంబర్ 7 : ప్రభాతవార్త**

గుమ్మఘట్ట మండల పరిధిలోని 75 వీరాపురం, పూలకుంట గుమ్మఘట్ట గ్రామాలతోపాటు బైరవాని తిప్ప ప్రాజెక్టు జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం సందర్శించారు. రాయదుర్గం నియోజకవర్గం, కర్ణాటక ప్రాంతాల్లో విపరీతంగా కురుస్తున్న వర్షాల వల్ల బైరవాని తిప్ప ప్రజాఎక్టుకు విపరీతంగా వర్షపు నీరు చేరడం జరిగింది. చరిత్రలో ఎన్నడూ కూడా ఈ జలాశయానికి ఇంత భారీ ఎత్తున వర్షపు నీరు చేరిన దాఖలాలు లేవు. విపరీతంగా చేరిన వర్షం నీరును కింది ప్రాంతాలకు అధికారులు నీటిని విడుదలచేశ్వారు. జలాశయం గేట్ల ద్వారా నీరు పరవళ్లు తొక్కుతూ విపరీతంగా ప్రవహిస్తోంది. జలాశయాన్ని తిలకించేందుకు ఆంధ్ర-కర్ణాటక ప్రాంతాల నుంచి ప్రజలు భారీ ఎత్తున తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో నిండుకుండల్లా ఉన్న ప్రాజెక్టులు, జలాశయాలు చూసేందుకు పెద్దఎత్తున వెళ్తున్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**75 వీరాపురం సంపద సష్టి కేంద్రం తనిఖీ :**

ఈ సందర్భంగా 75 వీరాపురం గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టికేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కేంద్రంలో వర్మి కాంపోస్టు తయారీకి వినూత్న పద్దతులు అవలంభిస్తున్న పంచాయితీ సెక్రెటరీని అభినందించారు. గ్రామంలోని ఓ కాలనీ ప్రజల విజ్ఞప్తి మేరకు త్వరలోనే రోడ్డునిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

**పూలకుంట గ్రామ సచివాలయ తనిఖీ :**

పూలకుంట గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి అక్టోబరులోగా నూతన గ్రామ సచివాలయ భవనానికి మారాలని ఆదేశించారు. ఆర్బికె, ఎవల్ నెస్ షెంటర్, గ్రామ సచివాలయ భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టరుతో మాట్లాడి నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. కాంట్రాక్టరుకు ఇసుక కొరత రాకుండా చూడాలని ఆర్డిఓకు తెలిపారు.

**జిల్లా పరిషత్ పాఠశాల తనిఖీ :**

గుమ్మఘట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి జగనన్న గోరు ముద్ద పథకం కింద అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఐదవ తరగతి విద్యార్థిని అర్చన పుట్టినరోజు సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపరాఉ. పాఠశాలలో విద్యార్థుల అటెండెన్స్ తక్కువ ఉండటంపై హెచ్‌ఎం ఈశ్వరయ్యను వివరణ కోరారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి పెట్టి ప్రభుత్వానికి పాఠశాలలోని సమస్యలను నివేదిక రూపంలో అందించాలని సూచించారు. గోనభావి గ్రామానికి చెందిన రైతులు 23వ సర్వే నెంబర్‌కు చెందిన తమకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నిశాంత్‌రెడ్డి, ఎంపిపి భవాని, గుమ్మఘట్ట ఎంపిడిఓ సురేష్‌బాబు, తహశీల్దారు వేణుగోపాల్, డిటి సురేష్‌కుమార్, ఎంఇఓలు గంధం శ్రీనివాస్, నాగలక్ష్మి, ఎపిడి శంకర్, ఎపిఓ సురేష్, గ్రామ సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అధికారులకు మధ్య సమన్వయం అవసరం

**-సమస్యల పరిష్కారానికే వ్యవసాయ మిషన్**

**-రైతుల సంక్షేమానికి రూ.83 వేల కోట్లు ఖర్చు**

**-వైస్‌చైర్మన్ నాగిరెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ నాగిరెడ్డి

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రైతులకు అందించడంతో పాటు రైతులు, అధికారులకు మధ్య సమన్వయం ఎంతో అవసరమని, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షపాతిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అహర్నిశలు రైతు శ్రేయస్సుకోసం కృషి చేస్తున్నారని రాష్ట్ర అగ్రికల్చర్ మిసన్ వైస్ ఛైర్మన్ ఎం.వి.ఎస్.నాగిరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ భామందిరం నందు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల పక్షాలతో ముఖాముఖి చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికే వ్యవసాయ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ముఖ్యమంత్రికి, జిల్లా స్థాయి అధికారులకు, శాస్త్ర వేత్తలకు తాము అనుసంధానంగా ఉండడం తమ బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పగటిపూజ 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నారని, మూడేళ్ళలో రైతుల సంక్షేమం కోసం రూ.83 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా, పిఎంకిసాన్, ఉచిత బీమా, ఆయా సీజన్లలో పంట నష్టపరిహారం అందిస్తున్నామన్నారు. పార్టీలకు అతీతంగా రైతులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని, వ్యవసాయం, విద్య, మార్కెటింగ్, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలియజేశారు. వ్యవసాయ పరిశోదన కేంద్రాలు రైతుల పాలిట దేవాలయాలని, శాస్త్రవేత్తలు రైతుల అవసరాలు గుర్తించి వారికి ఉపయోగపడేవిధంగా పరిశోధనలు చేయాలన్నారు. జిల్లాలో వేరుశనగకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పాడిపరిశ్రమ, హార్టికల్చర్లను అభివృద్ధి చేయాలన్నారు. రైతుభరోసా కేంద్రాలు ఎంతో మెరుగుపడాలని, ఈ క్రాఫ్, ఈ కేవైసి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోంటే రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

**రైతులకు నిబద్ధతతో ముఖ్యమంత్రి సాయం - ఎమ్మెల్యే దుద్దుకుంట**

శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తి నిబద్ధతతో రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. 1300 కోట్లతో రైతుభరోసా కేంద్రాల ద్వారా పెట్టుబడి సాయం అందిచండం జరుగుతోందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి ముఖాముఖి కార్యక్రమాల ద్వారా రైతులకు లాభసాటి వ్యవసాయ మెలుకువలు అందించాలన్నారు. జిల్లాలో అదనంగా ఉచిత బోరులకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను కోరారు.

# సత్యసాయి సన్నిధిలో ఘనంగా ఓనం వేడుకలు

**-ఉట్టిపడిన కేరళ సంస్కృతి సాంప్రదాయాలు -అవతార పురుషుడు సత్యసాయి -హైకోర్టుజడ్జి దేవన్ రామచంద్రన్**







**పుట్టపర్తి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త**

కేరళ రాష్ట్రానికి చెందిన పవిత్ర ఓనం వేడుకలు భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి ప్రశాంతి నిలయంలో ఘనంగా జరుగుతున్నాయి. ఆ రాష్ట్రానికి చెందిన వేలాది మంది భక్తులు మూడు రోజుల పాటు ఈ వేడుకలను జరుపుకుంటున్నారు. సాయికుల్వంత్ సభామందిరం నందు బాబా మహాసమాధిని దేదీప్యమానంగా అలకరించి, కట్టుబొట్టు,ఆచార వ్యవహారాలతలో కేరళీయుల సంస్కృతి సాంప్రదాయాలతో మేళవింపజేశారు.

**అవతార పురుషుడు సత్యసాయి : హైకోర్టు జడ్జి దేవన్ రామచంద్రన్**

కలియుగ అవతారపురుషుడు భగవాన్ సత్యసాయి బాబా అని కేరళ రాష్ట్ర హైకోర్టు జడ్జి దేవన్ రామచంద్రన్ కొనియాడారు. ఓనం వేడుకలలో పాల్గొనేందుకు మఖ్య అతిథిగా ప్రశాంతి నిలయం విచ్చేసిన ఆయన సాయికుల్వంత్ సభామందిరంనందు సభికులను ఉద్దేశించి మాట్లాడారు. తన ఆద్యాత్మిక బోధనలతో ప్రపంచాన్ని సర్వ మతాలని ఒకతాటిపైకి నడిపిన మహనీయుడు సత్యసాయి అన్నారు. సాటివారికి సేవ చేయాలన్న సేవా భావాన్ని అందరిలో నింపి విద్య, వైద్యం, తాగునీరు వంటి అనేక బృహత్తర సేవా కార్యక్రమాలను ప్రసాదించిన సేవాతత్పరులు సత్యసాయి అని అభివర్ణించారు. ఓనం సందర్భంగా సాయి విద్యార్థులు సంగీత కచేరి , వివిధ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, చక్రవర్తిలు కళాకారులకు బహుమతులు అందజేశారు.

# ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ సమాజంలో మార్పుకు కృషి

**- టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాకులు పెరుమాళ్ళ**



త్రాగునీటి కోసం పిజేఆర్ ట్రస్టు ట్యాంకర్‌ను చుట్టుముట్టిన ప్రజలు

**పామిడి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త**

సామాజికసేవా కార్యక్రమాలతో ప్రజాభ్యున్నతికి పాటుపడుతూ సమాజంలో మార్పును తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని టిడిపి సీనియర్ నేత, పిజేఆర్ ట్రస్టు వ్యస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. పెన్నానది ఉదృతంగా ప్రవహిస్తుండటంతో ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేసే బోర్లు ముంపుకు గురవ్వటం కారణంగా ప్రజల ఇబ్బందులను గుర్తించిన పిజేఆర్ ట్రస్టు పట్టణ ప్రజలకు ట్యాంకర్ల ద్వార త్రాగునీటి సరఫరాను బుధవారం రెండోరోజు కొనసాగిస్తోంది. పలు ఏరియాల్లో పిజేఆర్ ట్రస్టు ట్యాంకర్లు రాగానే ప్రజలు పెద్దఎత్తున బిందెలతో చుట్టుముడుతుండటంతో మీరేమీ ఆందోళన చెందవద్దని పైప్‌లైన్ ద్వార నీటిని సరఫరా చేసేవరకూ మేము ట్యాంకర్ల ద్వార త్రాగునీటిని సరఫరా చేస్తామని ట్రస్టు ప్రతినిధులు హామీ ఇస్తుండటం గమనార్హం. గత వారం రోజులుగా త్రాగునీటి సరఫరా నిలిచిపోవటంతో మేమేంతా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఈక్రమంలో అడిగిన వెంటనే ట్యాంకర్ల ద్వార త్రాగునీటిని సరఫరా చేయిస్తున్న పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రజలకు త్రాగునీటిని అందించటం మహాపుణ్యకార్యం అని జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో ప్రజల ఉపయోగార్థం ఎంత ఖర్చు చేశామన్నదే ముఖ్యమని, ప్రజాప్రయోజనాల కోసం సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వార మానవ జన్మ సార్థకం అవుందని పెరుమాళ్ళ జీవానందరెడ్డి వివరించారు.

# అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించిన ఏపి శామ్ వైస్ చైర్మెన్



ముఖాముఖి నిర్వహిస్తున్న శామ్ వైస్ చైర్మెన్, ఎమ్మెల్యే

**కదిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**

కదిరి అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ విషన్ వైస్ చైర్మెన్ ఎంవిఎస్ నాగిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పుష్పగుచ్ఛం అందచేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం రీసెర్చ్ సెంటర్ డీన్, సీనియర్ శాస్త్రవేత్త సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేరుశనగ ఉత్పత్తి గురించి వివరించారు. ఈ సందర్భంగా వేరుశనగ పరిశోధాకేంద్రం సైంటిస్టులను అభినందించారు. ఇదే సందర్భంలో నాగిరెడ్డి మాట్లాడుతూ వేరుశనగ పరిశోధా కేంద్రంలో ఎప్పటికప్పుడు నూతన వంగడాలను కనుగొంటూ రైతులకు అందచేసి దేశవ్యాప్తంగా కదిరికి ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టారనా న్నరు. ముఖ్యంగా రీసెర్చ్ సెంటర్‌లందు లేపాక్షి వేరుశనగ వంగడం యావత్ దేశం మొత్తం అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకుందని ఇందుకు శాస్త్రవేత్తలు చేసిన కృషి అభినందనీయం అన్నారు.




# పీడీఎఫ్ బియ్యం సీజ్

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 7 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండలం వసగుడ్డం గ్రామ సమీపంలోని కోళ్ళ పెంపకం షెడ్లల్లో దాచి నిలువ వుంచిన పేదల బియ్యంను విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ తన బృందంతో వెళ్ళి 145 బస్తాలను బుధవారం సీజ్‌చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు నిలువ ఉంచిన చోటకు చేరుకుని బియ్యంను సీజ్ చేసినట్లు ఇన్‌ఛార్జ్ తహశిల్దారు బసవకుమార్ తెలిపారు. సీజ్ చేసిన బియ్యం సరిహద్దున ఉన్న కర్నాటక ప్రాంతం బిమ్మదేవరహాళ్ళికి చెందిన సూరి అనే వ్యక్తి చెందినవిగా సమాచారం. ఒక్కో బస్తా 50 కేజీలవిగా విజిలెన్స్ అధికారులు గుర్తించినట్లు ఇన్‌ఛార్జ్ తహశిల్దార్ చెప్పారు.

# విద్యుదాఘాతంకు యువరైతు బలి


విద్యుదాఘాథంతో మృతిచెందిన సునీల్‌కుమార్(24)

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని నాగలాపురం గ్రామంలో యువరైతు సునీల్‌కుమార్ (24) బుధవారం ఉదయం ప్రమాద వశాత్తు విద్యుత్తు తీగెలు తగిలి విద్యుదాఘాథంతో మృతి చెందారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకుంది. వివరాల్లోకి వెళ్తే మృతుడు రోజులాగె పొలంకు వెళ్ళారు. వరి పైరుకు ఎరువు వేస్తుండగా పక్కనే ఉన్న విద్యుత్తు తీగెలను గమనించక పోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుంది.

# రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను జయప్రదం చేద్దాం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు పొడపాటి రామానాయుడు**


ఉరవకొండలో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపటిన భారత్ జోడో యాత్రలో పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ప్రజలకు తెలియజేస్తూ జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని స్థానిక ఆర్‌అండ్‌బీ అతిధిగృహం ఆవరణలో ఆయన పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై చర్చించారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 3,570 కిలోమీటర్ల మేర సాగనున్న పాదయాత్ర 12 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల గుండా 150 రోజులపాటు కొనసాగుతుందన్నారు. జనవరి 30తో ముగియనున్న యాత్రలో వివిద పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదరి వడ్ల ఆంజనేయులు, కార్యదర్శి సోనియా శీనా, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రేగటి చెన్నప్ప, పార్టీ మండల కన్వీనర్ బోయ ఓబులేసు, కూడేరు మండల కన్వీనర్ బి.నారాయణస్వామి, విడపనకల్లు మండల కార్యదర్శి కుమార్‌స్వామి, ఎన్ఎస్‌యుఐ నాయకులు రేగటి శివకృష్ణ పాల్గొన్నారు.

# చిన్నముష్టూరు గ్రామం బీసీ కాలనీ ప్రజలకు వర్షపునీటి కష్టాలు..!

-ఎప్పుడు వర్షం కురిసినా కాలనీను ముంచెత్తుతున్న నీరు
-నీరు ఇళ్లల్లోకి చేరుతుండటంతో తడిచిపోతున్న తిండి గింజలు
-సంవత్సరాలుగా సమస్య ఉన్నా పట్టించుకోని అధికారులు




చిన్నముష్టూరు గ్రామంలోని జాతీయ రహదారికి పక్కనగల బీసీ కాలనీలో ఇళ్లలోకి చేరుతున్న వర్షపునీరు

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధి లోని చిన్నముష్టూరు గ్రామంలోని అనంతపురం- బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి ఆనుకొని వున్న బీసీ (కొత్త) కాలనీను వర్షపు నీరు ముంచెత్తుతోంది. మండలంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో పొలాల గుండా వస్తున్న వంక నీరు ముందుకు పారే అవకాశం లేకపోవడంతో లోతట్టు ప్రాంతమైన కాలనీలోకి చేరుతుండటంతో ప్రజలు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. మోకాళ్లెత్తు నీరు ఇళ్లలోకి కూడా చేరుతోందని దీంతో తిండి గింజలు తడిసి పనికిరాకుండా పోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎప్పుడు భారీ వర్షం కురిసినా ఇక్కడ ఈ పరిస్థితులు నెలకొంటుండగా అధికారులు రావడం అప్పటికప్పుడు తూతూమంత్రంగా ఏవో కంటి తుడుపు చర్యలు చేపట్టడం షరా మామూలే అన్న చందంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోకి నీరు ప్రవేశించకుండా శాశ్విత ప్రతిపదికన చర్యలు చేపట్టకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు అవలంభిస్తున్న ఉదాశీన వైఖరి మా కాలనీకు శాపంగా పరిణమిస్తోందని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు చేపడుతారో లేదో వేచి చూడాల్సి ఉంది.

# సిపిఎస్ రద్దు చేయాలి జిపిఎస్ మాకొద్దు-ఏపిటిఎఫ్ నేతలు



సిపిఎస్ రద్దును కోరుతున్న ఏపిటిఎఫ్ నేతలు

**శెట్టూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్టూరు కుందుర్పి, అపిలేపల్లి, ఎర్రగుంట పాఠశాలను పశ్చిమ రాయలసీమ ఏపిటిఎఫ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ బి.నరసింహులు స్పందించి విద్యా ఉపాధ్యాయ రంగ సమస్యలపై ప్రసంగిస్తూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలా ఎవరిని ఎన్నుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పిస్తూ ఉపాధ్యాయులపై ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని ఎండగడుతూ సిపిఎస్ రద్దు చేయాలని, ముఖ ఆధారిత హాజరును ఎత్తివేయాలని పాఠశాలల విలీనాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు బి.బొమ్మయ్య, జిల్లాప్రత్యేక ఆహ్వానితులు కృష్ణ, మండల అధ్యక్షులు చిత్తయ్య, ప్రధాన కార్యదర్శి మురళీ, మండల నాయకులు వీరభద్ర, షాషావలి, ధనుంజయ, మోహన్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలు..!

**-రాయంపల్లి, మోపిడి ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి పంటలకు నష్టం -ఉద్ధృతంగా ప్రవహిస్తున్న ఆర్.కొట్టాల, ఉండబండ, నింబగల్లు వాగులు -పంటనష్టం అంచనావేసి పరిహారమిచ్చి ఆదుకోవాలంటున్న బాధిత రైతులు -గడిచిన మూడు రోజుల్లో మండలంలో 162 మిల్లీ మీటర్ల వర్షం నమోదు**




ఆర్.కొట్టాల, ఉండబండ వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్న దృశ్యాలు, రాయంపల్లివద్ద నీట మునిగిన వడి మడి

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

భారీ వర్షాలకు ఉరవకొండ మండలంలో వివిధ పంటలకు భారీ నష్టం వాటిల్లింది. గడిచిన మూడు రోజుల్లో మండలంలో 162 మిల్లీ మీటర్ల వర్షం కురవడంతో మండల పరిధిలోని రాయంపల్లి, నెరమెట్ల, మోపిడి తదితర ప్రాంతాల్లో వరి, పత్తి, మిర్చి తదితర పంటలు వందల ఎకరాల్లో నీట మునగడంతో రైతులు పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోవాల్సి వస్తోంది. భారీ వర్షాలకు ఆయా గ్రామాల పరిధిలో వంకలు, వాగుల్లోంచి వచ్చిన నీరు పంట పొలాలను ముంచెత్తడంతో కళ్లముందరే పంట కుళ్లిపోతోందని వరి మడులు చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయని లక్షలాది రూపాయల పెట్టుబడులు నీటి పాలయ్యాయని రైతులు ఆవేదక వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే పంటనష్టం అంచనా వేయించి తగిన పంట నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు. కాగా భారీ వర్షాల కారణంగా మూడు రోజులుగా ఆర్.కొట్టాల, ఉండబండ , నింబగల్లు వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. మోకాళ్లపైకి పారుతున్న నీటిలోనే ప్రమాదమని తెలిసినా ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి దోమల వ్యాప్తి అధికమవుతోంది. సీజినల్ వ్యాధులు పెరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నారు. కాలనీలు, ఇళ్ల మధ్యలోకి చేరిన నీటిని తోడివేయడానికి అధికారులు చర్యలు తీసుకోవడమే కాకుండా నీటి నిల్వ ప్రదేశాల్లో మండలు పిచికారి చేయడం లాంటి దోమల నివారణ చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఈనెల 5న కురిసిన వర్షం 72.4 మిల్లీ మీటర్లుగా నమోదు కాగా, 6న 30.3 మి.మీలు, 7న 59.4 మి.మీల భారీ వర్షం కురవగా రాబోవు మరో రెండు మూడు రోజులు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ పరిశోధకులు చెబుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# ఉరవకొండ ప్రాజెక్టులో ఒక అంగన్‌వాడీ వర్కర్, 10 హెల్పర్ పోస్టుల ఖాళీలు

**-13వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి-సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి**

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మహిళా, శిశు అభివృద్ధి సంస్థ (ఐసీడీఎస్) ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్‌వాడీ కార్యకర్త, 10 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరవకొండ మండలం మైలారంపల్లిలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టును (బీసీ.బి)కు రిజర్వు చేయగా ఛాయాపురం-1 అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టును (ఓహెచ్)కు, ఆమిద్యాల-2ను (ఎస్టీ)కు, కొట్టాలపల్లి-2ను (ఎస్సీ)కు, పి.సి.ప్యాపిలిను (ఓసీ)కు, ఉరవకొండ-13ను (ఓసీ)కు, ఉరవకొండ-15ను (బీసీ.డి)కు, డోనేకల్లు-1ను (ఓసీ)కు, జరుట్ల రాంపురంను (ఎస్సీ)కు, పాల్తూరు-5ను (ఓసీ)కు, విడపనకల్లు-7ను (బీసీ.డి)కు కేటాయించడం జరిగిందన్నారు. అర్హత కల్గినవారు ఈనెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన వివాహితులై సంబంధిత అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం, దాని మజారా గ్రామానికి చెందిన వారై ఉండాలన్నారు. 01-07-22 నాటికి దరఖాస్తు చేయు అభ్యర్థుల వయసు 21 సంవత్సరాల నుండి 35 మధ్య ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోగల ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 21 సంవత్సరాలు నిండినవారు లేకపోతే 18 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలైతే కుల ధృవీకరణ పత్రాలు, నివాసము, పుట్టిన తేదీ, 10వ తరగతి మార్కుల జాబితా, ఆధార్, వికలాంగులు అయితే వికలాంగత్వమునకు సంబంధించిన పత్రాన్ని గజిటెడ్ అధికారిచే ధృవీకరించినది జత పర్చాల్సి ఉంటుందని వివరించారు.

# వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం పంపిణీ

**-ఇంటికి వెళ్లి అందించిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన పసువుల మునెమ్మ అనే మహిళ 4 రోజుల క్రితం లో బీపీతో మరణించగా ఆమెకు వైఎస్ఆర్ బీమా ద్వారా మంజూరు అయిన తక్షణ సాయం 10వేల రూపాయలను ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం అందజేశారు. మృతురాలి ఇంటికి వెళ్లిన ఎంపీటీసీ నీలావలి, వైసీపీ నాయకుడు ఉలిగప్ప, మల్లికార్జునగౌడ్, పంచాయతీ కార్యదర్శులు మహేష్, హనుమంతరెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్ మృతురాలి భర్త మల్లికార్జునకు నగదు అందించారు. సాధారణ మరణం కాబట్టి త్వరలోనే మిలిగిన 90వేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు.

# ఇన్‌చార్జ్ కమీషనర్‌గా శరత్‌చంద్ర

**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమీషనర్‌గా మున్సిపల్ సహాయ ఇంజనీర్ శరత్‌చంద్రను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న కమీషనర్ గంగిరెడ్డిని పదోన్నతిపై కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో తాత్కాలికంగా ఇన్‌చార్జ్ కమీషనర్‌గా శరత్‌చంద్ర వ్యవహరించనున్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**కణేకల్లు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** కణేకల్లు ప్రజలకు హెచ్ఎల్‌సి ఆక్వడెక్ట్ బ్రిడ్జి స్లాబులో వాహనములు తిరిగి చీలికలు ఏర్పడినవి బ్రిడ్జి కూడా స్థితికి చేరినది. బ్రిడ్జి క్రింద హగిరినది ఉదృతంగా ప్రవహిస్తోంది. బిటిపి డ్యాం నుంచి దాదాపుగా 60,000 క్యూసెక్కుల నీళ్ల హగిరినదికు వదలడం జరిగినది. కావున కణేకల్లు వద్దనున్న ఆక్వడెక్ట్ బ్రిడ్జి క్రింద హగిరి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉంది. మండల తహశీల్దారు, పోలీసువారికి బ్రిడ్జి మీద రాకపోకలు నిలిపి వేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరుచున్నాము. ఎపిఎస్ఆర్‌టిసి వారికి బ్రిడ్జిపై వాహనములు త్రిప్పరాదని కోరుచున్నారు.

# నా పట్ల అసత్యదుష్ప్రచారానికి పాల్పడుతున్నారు

**-వైకాపా గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి**

**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలో వందల కోట్ల భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఉద్దేశ్యపూర్వకంగా అసత్య దుష్ప్రచారాలకు పచ్చ పార్టీకి కొమ్ముకాసే పత్రిక తప్పుడు కథనాలు ప్రకటిస్తోందని వైకాపా గుత్తి ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో బలోపేతం కావడంతోనే రాజకీయంగా కుట్రకు తెరలేపారని విమర్శించారు. తాను ఒక సెంటు భూమి కూడా కబ్జా చేయలేదని మానసికంగా క్షోభకు గురిచేసేవిధంగా కథనాలు రావడం శోచనీయమన్నారు. ప్రజాప్రతినిధి బావమరిదిగా 250 కోట్ల భూకబ్జాలకు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణతో ఓ పత్రిక (వార్త కాదు) తప్పుడు కథనాలు ప్రచురించిందని సదరు యాజమాన్యం బేషరతుగా క్షమాపణ చెప్పని పక్షంలో చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ మల్లయ్యయాదవ్, జిల్లా నాయకులు రంగస్వామి, బేడల వెంకటరాముడు, రమేష్‌రెడ్డి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.


వైకాపా నేతలు విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

# ఆఫీసర్ గారూ గిరిజన మహిళలు అంటే అంత అలుసా

**-కదిరి జెడ్‌పిటిసి రాధాబాయిని అవమానించిన ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలి -ఆర్డీఓ తీరును ఖండించిన గోరంట్ల జెడ్‌పిటిసి, రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి పాలె జయరాంనాయక్**


కదిరి ఘటనపై మండిపడుతున్న జెడ్‌పిటిసి

**గోరంట్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌కు వెళ్లి సమస్యలు విన్నవిస్తుంటే ఒక ప్రజాప్రతినిధి అని చూడకుండా జెడ్‌పిటిసి రాధాబాయిని అవమానపరుస్తూ గెటౌట్ బయటకు వెళ్లండని తీవ్రస్థాయిలో అవమానపరిచిన కదిరి ఆర్డీఓ రాఘవేంద్రపై వెంటనే చర్యలు తీసుకోవాలని గోరంట్ల జెడ్‌పిటిసి, వైసిపి రాష్ట్ర ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి పాలె జయరాంనాయక్ ఆర్డీఓ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడడానికి ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లిన ఎస్‌టి మహిళ భూక్యా రాధాబాయిని ఆర్డీఓ రాఘవేంద్ర అవమానించి బయటకు వెళ్లమనడం ఎంత వరకు సమంజసమన్నారు. మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించారని అందుకు సిఎంకు కృతజ్ఞతలు చెబుతున్నామని తెలిపారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత బాధ్యత గల అధికారులు ఆ ప్రాధాన్యత వారికి ఇవ్వకపోవడం బాధాకరమని ముఖ్యమంత్రి ఆశయాలను తుంగలో తొక్కుతున్న కదిరి ఆర్డీఓపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ సాగుభూములకు పట్టాలు అందిస్తున్నాం..సద్వినియోగం చేసుకోండి

**-గోరంట్ల గ్రామసభలో ఆర్డీఓ భాగ్యరేఖ రైతులకు పిలుపు-గడువు రెండు రోజులే ముందస్తు సమాచారం లేక రైతుల్లో అయోమయం**


సమావేశంలో మాట్లాడుదున్న ఆర్డీఓ భాగ్యరేఖ

**గోరంట్ల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ అసైన్డ్ భూములను సాగుచేసుకుంటున్న రైతులకు నూతనంగా పట్టాలు అందచేస్తున్నామని సంబంధిత వివరాలు సకాలంలో అందచేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ రైతులకు పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గోరంట్ల పట్టణంలోని మేజర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు స్థానిక సర్పంచు సరోజానాగేనాయక్, జెడ్‌పిటిసి పాలె జయరాంనాయక్, జిల్లా కో ఆప్షన్ మెబర్ డాక్టర్ బాష, మండల కో ఆప్షన్ మెంబర్ జబ్బార్, ఇఒ సతీష్, తహశీల్దార్ రంగనాయకులు, ఎంపిడిఒ రఘునాథగుప్తా, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రజలు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములకు నూతన పట్టాలు అందచేయాలన్న లక్ష్యంతో లబ్దిదారుల ఎంపిక కోసం ఈ నెల 1 నుండి 8వతేదీ వరకు మండల వ్యాప్తంగా ఆయా పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అయితే గడువు నేటితో ముగియనుందని అయినప్పటికి మరో రెండు రోజులు గడువు పొడిగిస్తున్నామని అర్హులైన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సంబంధిత ఆధారాలను అధికారులకు అందచేయాని ఆమె కోరారు.

**ముందస్తు సమాచారం లేక రైతుల ఆందోళన :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న రైతులకు రెవెన్యూ అధికారులు పట్టాలు ఇస్తున్నారనే సమాచారం లేక రెండు రోజుల్లోనే గడువు ముగుస్తున్న నేపథ్యంలో రైతుల్లో అయోమయం నెలకొంది. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో దండోరా వంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా తూతూమంత్రంగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తుండడం ఆ సమాచారం పూర్తి స్థాయిలో సాగురైతులకు తెలియకపోవడంతో ప్రస్తుతం అయోమ పరిస్థితి నెలకొంది. సాగుభూములు రైతుల పట్టాల విషయంపై ఇప్పటికైనా గ్రామాల్లో పూర్తి స్థాయి అవగాహన కల్పించి అనంతరం పట్టాలు పంపిణీ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# అనాథ పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు

**-ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహణ**


అనాథ పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** పట్టణంలోని అనాథ పిల్లల ఆశ్రమంలో బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌చే ఉచిత కంటి పరీక్షల శిబిరం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అనాథ పిల్లలు 44 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ముగ్గురికి కళ్ల అద్దాలు అవసరమని, ఏడుగురికి అలర్జీగా గుర్తించి మరొకరికి తదుపరి పరీక్షల నిమిత్తం ఐ ఇనిస్టిట్యూట్‌కు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో ఆర్డినేటర్ బి.రమేష్, ఎల్.వి.ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ కో ఆర్డినేటర్ యం.డి.రఫీక్, విజన్ టెక్నీషియన్ హెచ్.పరుశురామ్, హోమ్ ఇంచార్జ్ బి.సురేష్, ఫాస్టర్ బి.జగదీష్, ఉపాధ్యాయులు శ్రీరాములు నాయక్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

**-ఎమ్మెల్యే వైవిఆర్, ఎస్ఇ నాగరాజు**


సబ్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే, ఎస్ఇలు బ్రేకర్ ప్రారంభిస్తున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** గుత్తి పట్టణ ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తగు చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ట్రాన్స్‌కో జిల్లా సూపరింటెండెంట్ నాగరాజు పేర్కొన్నారు. పట్టణంలోని పులికొండ 11కెవి సబ్‌స్టేషన్‌లో బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన బ్రేకర్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 1.8 కిలోమీటర్ల మేర అదనంగా నూతన 11 కెవి విద్యుత్‌లైన్‌ను సబ్‌స్టేషన్ నుండి 220 కెవి సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేశామన్నారు. తద్వారా పట్టణంలోని 12,500 మంది విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందనున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, ఎంపిపి విశాలాక్షి. ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ప్రవీణ్, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, ఎగ్జికూటీవ్ ఇంజనీర్లు, రాజశేఖర్, రమేష్, డిఇ మేఘరాజ్, ఎఇ కుమార్, లైన్‌ఇన్‌స్పెక్టర్ నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# రెండు కుటుంబాల్లో విషాధ ఛాయలు


మృతి చెందిన మనోజ్ (ఫైల్‌ఫోటో)

**కంబదూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** ఒక కుటుంబంలో కొడుకు మృతితో తల్లిదండ్రులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. మరొక కుటుంబంలో పెద్ద దిక్కుగా ఉన్న 55ఏళ్ల వ్యక్తి చెట్టుకు ఉరివేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.. కంబదూరు మండలంలోని మేలుకుంట నివాసంలో నివాసం ఉన్న పద్మావతి-ఆదినారాయణ కుమారుడు మనోజ్ నీటి గుంత వద్దకు వెళ్లి రెండు రోజుల క్రితం నీటిలో వేసిన గణపతి ఏమైఉంటుందని అమాయకంగా నీటిలోకి దిగడంతో ఈతరాని మనోజ్ నీటిలో మునిగిపోయాడని తోటి స్నేహితులు తల్లిదండ్రులకు తెలియజేశారు. వెంటనే తల్లిదండ్రులు నీటి కుంట వద్దకు వెళ్లి కుమారున్ని వెలికి తీసి కళ్యాణదుర్గం ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వంటారెడ్డిపల్లి గ్రామంలో చాలా రోజుల నుంచి అనారోగ్య, ఆర్థికస మస్యలతో కొట్టుమిట్లాడుతూ.. మనస్థాపానికి గురై వడ్డే వెంకటేషులు చెట్టుకు ఉరివేసుకున్నట్లు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలియజేశారు. దీంతో ఆ కుటుంబంలోని కుమారులు బోరున విలపించారు. ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జూనియర్ కళాశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం


మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సర్పంచు ముత్యాలమ్మ

**కంబదూరు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో చెన్నంపల్లి గ్రామ సర్పంచు కోకా ముత్యాలమ్మ అధ్యక్షతన కోకా రజిని, కోకా రాయుడు, కోకా అక్కులప్ప వారి ఆర్థిక సౌజన్యంతో సుమారుగా రూ.2లక్షల వ్యయంతో వాటర్‌ప్లాంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఫ్లోరైడ్ వాటర్‌తో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలని కోకా కుటుంబ సభ్యుల పెద్దల జ్ఞాపకార్థం ఈసహాయం అందించామని సర్పంచు కోకా ముత్యాలమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి, అచ్చంపల్లి గ్రామస్తులు జూనియర్ కళాశాల సిబ్బంది, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సంగమేశ్వరస్వామిని తాకిన వరద నీరు

**- పరుగులు తీస్తున్న వేదావతి**
**- అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు**


సంగమేశ్వరస్వామిని తాకిన వరద నీరు

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేదావతి నది పలు గ్రామాలకు రాకపోకలు ఆపేసిందని, ఎన్నడూ చూడని వర్షాలువచ్చి వంకలు వాగులు నిండి రహదారులపై వరద నీరు చేరి బొమ్మనహాళ్, ఉరవకొండ, ప్రధాన రహదారిపై నిర్మించిన 7 అడుగుల కల్వర్టుపై సుమారు 3 అడుగుల నీరు ప్రవహించడంతో మండలంలో ప్రసిద్ది గాంచిన సంగమేశ్వరస్వామి ఆలయంలో గర్భగుడిలోకి సైతం నీరు చేరి స్వామి పాదాలు తాకినట్లు గ్రామ సర్పంచు కృష్ణ తెలిపారు. బండూర్, సింగేపల్లి, గోవిందవాడ, బొల్లనగుడ్డం, కల్లుహాళ్ల, సిద్దరాంపురం, హారే సముద్రం గ్రామాలకు రాకపోకలు పూర్తిగా ఆగిపోయాయని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దారు శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిటిపి డ్యాంకు వరద నీరు భారీగా పెరగడంతో 10 గేట్లు ద్వారా నీటిని వేదావతి నదిలోకి వదిలారని, వాహనాల రాకపోకలు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండి గ్రామ రెవెన్యూ సేవకులు రాకపోకలను రానివ్వకుండా హెచ్చరికలు జారీ చేసినట్లు వారు తెలిపారు. ఎస్ఐ శివ, ఎంపిడిఓ షకీలాబేగంలు మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల నీరు చేరాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, చిన్నపిల్లలను బయటకు పంపరాదని మండల ప్రజలను కోరారు. గత 100 సంవత్సరాల క్రితం ఇలాంటి వరదలు వచ్చాయని, మళ్లీ ఈ సంవత్సరం ఇలాంటి వర్షాలు చూశామని, సంగమేశ్వరస్వామి గుడిలోకి సైతం నీరు ప్రవహించడం శుభ సూచకమని సీనియర్ సిటిజన్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారతోపాటు మాజీ సర్పంచులు దేవన్న, ఆంజినేయులు, వైస్ ప్రెసిడెంట్ తిప్పేస్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


కల్వర్టుపై పారుతున్న వరద నీరు

# వారపు సంత వేలం

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న వారపు సంతను సెప్టెంబర్ 8వ తేది గురువారం ఉదయం 11 గంటలకు వేలం వేయాలని గ్రామ పంచాయితీ కమిటీ మెంబర్లు తీర్మాణం చేసినట్లు పంచాయితీ కార్యదర్శి బాబాఫకృద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురువారం ఉదయం 11 గంటలకు పంచాయితీ కార్యాలయంలో నిర్వహిస్తున్న వేలం కార్యక్రమానికి గ్రామస్తులందరూ పాల్గొనవచ్చని వేలంలో పాల్గొన దలచిన వారు 5వేల రూపాయలు చలానా కట్టి పంచాయితీ కార్యదర్శి వద్ద రషీదు పొందాలని, వేలంపాటలో పాల్గొనవచ్చని వారు తెలిపారు. వారితోపాటు గ్రామ సర్పంచు వన్నమ్మ, ఉప సర్పంచు హనుమంతప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణంకి కేంద్రం అలసత్వం

## - మోడీ కుటిలత్వం-జగన్ బలహీనత-కేంద్రానికి నిగ్గదీయలేని ప్రతిపక్షాలు-పోలవరంకు శాపంగా పరిణమించాయి - ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు టి.లక్ష్మినారాయణ

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

దేశ ప్రధాని నరేంద్రమోదీ కుటిలత్వం, ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలహీనతతో పాటు కేంద్రాన్ని నిలదీయలేని స్థితిలో ఉన్న ప్రతిపక్షాల అసమర్థత పోలవరంకి శాపంగా మారాయని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, నీటి పారుదల నిపుణుడు టి.లక్ష్మినారాయణ అభిప్రాయ పడ్డారు. ఆయన మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడారు.. గోదావరి నదీ జలాల వివాదాల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బచావత్ ట్రిబ్యూనల్ 1980లోనే పోలవరం ప్రాజెక్టును 150 అడుగుల ఎత్తుతో నిర్మించుకోవడానికి ఆమోదించి, కేంద్ర జల సంఘానికి కూడా సిఫార్సు చేసింది. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణానికి కేంద్ర జల సంఘంతో పాటు పర్యావరణ, అటవీ శాఖలతో సహా అన్ని అనుమతులు 2005-2009 సంవత్సరంల మధ్య కాలంలో మంజూరై నాయి. జాతీయ ప్రాజెక్టుగా నిర్మాణంలో ఉన్నది. ముంపుకు సంబంధించిన పునరావాసం, నష్ట పరిహారం, ఇతర రాష్ట్రాలతో ముడిపడిన ముంపు సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పోలవరం నిర్మాణానికి అయ్యే వ్యయాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించాలి. యుద్ధ ప్రాతిపదికపై నిర్మించాలి. 150 అడుగుల ఎత్తుతో పోలవరం నిర్మాణంలో ఉంటే 177 అడుగులకు పెంచేశారన్న అర్థరహితమైన ఆరోపణలను సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు వాదనలు వినిపించాయని ప్రసార మాధ్య మాల్లో వార్తలొ చ్చాయి. వాటిని తిప్పికొట్టలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర, కేం ద్ర ప్రభుత్వాలు ఉన్నాయంటే ఏమనాలి..? పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి, మొదటి దశలో 41.15 మీ. అంటే 135 అడుగుల కాంటూర్ వరకే పునరా వాసం పథకాన్ని అమలు చేసి, నీటిని నిల్వ చేసే ఆలోచన తో రా ష్ట్ర ప్రభుత్వం రూ.10,500 కోట్ల ఇమ్మని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. రెండవ దశలో 45.72 మీ. అంటే 150 అడుగుల గరిష్ట ఎత్తులో నీటి నిల్వ చేయడానికి వ్యయ అంచనా మరో రూ. 20,000 కోట్లు అవుతుందని నివేదించుకున్నది. 135 అడుగుల ఎత్తులో కుడి, ఎడమ కాలు వలకు గ్రావిటీ మీద నీరు సరఫరా కాదు. అందుకే కాబోలు, రాష్ట్ర ప్రభుత్వం పోల వరం ఎత్తి పోతల పథకాన్ని చేపట్టింది. అంతే, తన కాళ్లు తానే నరుకొన్నట్లు వ్యవహ రిస్తోంది. పైపెచ్చు, నిర్మాణంలో ఉన్న డయాఫ్రమ్ వాల్ దెబ్బతిని, ప్రధాన జలాశయం నిర్మాణమే ఆగి పోయింది. డిపిఆర్-2కు మోడీ ప్రభుత్వం మోకాలడ్డి కూర్చున్నది. పోలవ రం ప్రాజెక్టు నిర్మాణమే ప్రస్తుతం సంక్షోభం లోకి నెట్టింది. పోలవరం ప్రాజె క్టు ప్రధాన జలాశయం నిర్మాణమే జరగలేదు. నీటి నిల్వ చేయలేదు. పోలవ రం ప్రాజెక్టు వద్ద ఇటీవల సంభవించిన వరదల వల్ల ముంపుకు మా ప్రాం తాలు గురైనాయని పొరుగు రాష్ట్రాలు చేస్తున్న ఆరోపణలను ఎందుకు సమర్ధవతంగా తిప్పికొట్టలేక పోతున్నారు..? సుప్రీం కోర్టులో ఒడిస్సా, ఛత్తీస్‌ఘర్ ప్రభుత్వాలు, తెలంగాణకు చెందిన వ్యక్తులు దాఖలు చేసిన వ్యాఖ్యలపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున బలమైన వాదనలు వినిపించడంలో వైఫల్యం కనబడుతోంది. కేంద్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది.



టి.లక్ష్మినారాయణ

# రాహుల్ గాంధీ భారత్‌జోడో పాదయాత్రను సంఘీభావంగా ర్యాలీ

అనంతపురం కలక్టరేట్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ నేడు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్‌జూడో పాదయాత్ర చేపట్టనున్నారు. ఆ పాదయాత్రకు సంఘీభావంగా కళ్యాణదుర్గం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వాల్మీకి సర్కిల్ నుంచి వెంకటేశ్వర స్వామి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. మార్గం మధ్యలో వాల్మీకి మహర్షి, మహాత్మ గాంధీ, అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ముందుకు సాగారు. తరువాత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్‌జోడో పాదయాత్ర దిగ్విజయం కావాలని శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో, మహబూబ్ సుభాని దర్గాలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బండ్లపల్లిప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఐక్యంగా ఉంచడానికి బిజెపి యొక్క మిత్రులైన ధనికుల ఆర్థిక విధానాలను ఎదురించడానికి, మతాల పరంగా, ప్రాంతాల పరంగా, ఆహార అలవాట్లు ఆధారంగా, వేషధారణ పరంగా ప్రజలను విభజిస్తున్నారన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. నేడు తమిళనాడు రాష్ట్రంలోని కన్యాకుమారి నుంచి ఈ పాదయాత్ర ప్రారంభ మవుతుందని, జమ్ము కశ్మీర్ వరకు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. కన్యా కుమారి నుంచి కాశ్మీర్ వరకు 12 రాష్ట్రాలలో, 2 కేంద్ర పాలిత ప్రాంతాలలో పాదయాత్ర కొనసాగుతుంది. దాదాపు 3571 కిలోమీటర్లు, 148 రోజులు, 68 లోక్ సభ నియోజక వర్గాలలో, 203 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ పాదయాత్ర సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్‌యాదవ్, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్య నారాయణరెడ్డి, పిసిసి సభ్యుడు బాల నరేంద్ర బాబు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యుడు రాం భూపాల్‌రెడ్డి, డిసిసి ఉపా ధ్యక్షుడు తిమ్మప్ప, కళ్యాణ దు ర్గం కంబదూరు మండల కన్వీ నర్లు అశోక్, ఈరన్న, ఏబ్లాక్ అధ్యక్షులు జియావుద్దీన్, బి బ్లాక్ అధ్యక్షులు మల్లయ్య, సీనియర్ నాయకులు మాల ఎర్రిస్వామి, ఫక్రుద్దీన్, గోవిందు, పట్టణ అధ్యక్షుడు బోయ నాగరాజు, డిసిసి కార్యదర్శిలు కొలిమి దాదాపీర్, రామాంజినేయులు యాదవ్, డిసిసి సెక్రెటరీ కడియాల ఫక్రుద్దీన్, గూళ్యం పోతన్న, చెన్నంపల్లి మధు, అచ్చంపల్లి రవి, ములకలేడు గోవిందప్ప, సురేష్, చిన్నం పల్లి భాస్కర్, ఐదుకల్లు శివ, కుందుర్పి లోకేష్, గన్నేరుల వేణుగోపాల్ యాదవ్, చాపిరి బలరాం, పరమే శ్వరప్ప, లోకేష్, గోళ్లతిప్పేస్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు కరీం సాబ్, ఉద్దీప్‌సింహ్, నవీన్, దాదాఖలందర్, రామాంజినేయులు, సాయి తేజ, గణేష్, 5 మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పాదయాత్ర సంఘీభావంగా నిర్వహిస్తున్న ర్యాలీ

# క్లాప్ ఆటో డ్రైవర్లకు 4 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన క్లాప్ ఆటో డ్రైవర్లకు అనంతపురం నగర పాలక సంస్థలో గత 4 నెలలుగా జీవితాలు ఇవ్వకుండానే పనులు చేస్తున్నారు. క్లాప్ ఆటో డ్రైవర్లు ఎన్నిసార్లు దానికి సంబంధిత అధికారులను బకాయిలు జీతాల గురించి అడిగిన వారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ రోజు ఉదయం డ్రైవర్లు అందరూ సిఐటియు అనుబంధ మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్షులు ఎటిపి నాగరాజుని కలిసి జరిగిన విషయం తెలియజేసి మాకు న్యాయం చేయాలని కలవడం జరిగింది. క్లాప్ ఆటో డ్రైవర్లకు 4 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు వెంటనే కార్మికుల అకౌంట్లలోకి వేయాలని వారికి న్యాయం చేయాలని అదే విధంగా ఉద్యోగ భద్రత కల్పించాలని, వారికి రూ.10,400 వేతనం సరిపోదని, వారి కుటుంబాలు గడవాలంటే కనీ స వేతనం రూ.18,500 రూపాయలు ఇవ్వాలని వారి వేతనంలో ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు తెలుసుకుని అక్కడికి విచ్చేసిన నగరపాలక సంస్థ ఎంహెచ్‌ఓ సంఘం శ్రీనివాస్ కి సమస్యల గురించి క్లుప ంగా తెలియజేశారు. ఈ నెల 15 వ తేదిన కార్మికులకు వేతనాలు ఇస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరైన కార్మికులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగి. వారి ఆదేశాల మేరకు క్లాప్ ఆటో డ్రైవర్లను విధులకు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమం ఎం.నల్లప్ప, కమిటి సభ్యులు, క్లాప్ ఆటోడ్రై వర్లు పాల్గొన్నారు.



నాగరాజుతో మాట్లాడుతున్న క్లాప్ ఆటో డ్రైవర్లు

# రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న మదిగుబ్బ ప్రజలు

## - కోట్లు కేటాయించినా..తప్పని పాట్లు

ఆత్మకూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని మదిగుబ్బ గ్రామప్రజలు సరైన రోడ్డు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఏదైనా పనిమీద మండల కేంద్రానికి రావాల ంటే మదిగుబ్బ నుండి వడ్డిపల్లి వరకు ఉన్న రోడ్డు గుంతలు ఏర్పాడి ప్రయా ణానికి నరకం చూపిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. అందులో వర్షాకాలం వచ్చిదంటే మరింత ప్రయాణం కష్టమైతుందన్నిరు. మండలానికి రావాలంటే అనంతపురం వెళ్ళి అక్కడ నుండి ఆత్మకూరుకు వెళ్లవలసి ఉంటుందన్నారు. దీంతో ఆర్థికంగా భారంమైతుందన్నారు.గ్రామం నుండి వివిధ ప్రాంతాలకు నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు .ఇంతటి ప్రాధాన్యమున్న రోడ్డుపనులు అస్తవ్యస్త ంగా మారాయి.గత నాలుగు కిందట మదిగుబ్బ నుండి వడ్డిపల్లి వరకు తారురోడ్డు మంజూరైందని,అంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారటంతో ఈ రోడ్డుకు అంతరాయం ఏర్పాడిందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.ఈ మార్గాన ప్రయాణం సాఫీగా సాగటంలేదని వాపోతున్నారు. ఆటో,ద్విచక్ర వాహన చోదకులు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నారు.రోడ్డు ఎగుడు దిగుడు ఉండటంతో వాహన దారులు గమనించకుండా వెళ్ళుతుండటంతో క్రిందపడి గాయాల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటైనా అధికారులు, నాయకులు స్పందించి వడ్డిపల్లి నుండి మదిగుబ్బ వరకు త్వరగతిన రోడ్డు నిర్మిణానికి చర్యలు తీసుకోవాలని మదిగుబ్బ ప్రజలు కోరుతున్నారు.





వర్షానికి గుంతలు ఏర్పాడిన మదిగుబ్బ రోడ్డు

# బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం పార్టీ

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగు దేశం పార్టీ బుధవారం తెలుగు దేశ పార్టీ అనంతపూర్ అర్బన్‌కు సంబంధించిన దాసరి శ్రీధర్‌కి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా వడ్డేదల వై.వెంకటనారాయణకి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధిగా, వడ్డే మల్లెల ఈశ్వరరావు గారికి రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధిగా మేదర చంద్రగారికి రాష్ట్ర కార్యనిర్వహక సభ్యునిగా, వడ్డే రెడ్డి శేఖర్‌కి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా పదవులు ఇచ్చిన సందర్భంగా మాజీ వడ్డెర్ల కార్పోరేషన్ ఛైర్మన్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వడ్డే దేవళ్లమురళీ, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్ ఆధ్వర యంలో వీరికి ఈ రోజు మాసినేని గ్రాండ్ హోటల్ వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ విధంగా వడ్డెర దేవర్ల మురళి మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకి, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్‌బాబుకి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడుకి, బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లు రవీంద్రకి, అనంతపురం అర్బన్ తెలుగు దేశం పార్టీ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, ఈ పదవులు కేటాయించిన సందర్భంగా ప్రత్యేకమైన ధన్యవాదములు, కృతజ్ఞ తలు తెలపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అనంతపురం నియోజకవర్గ నగర అధ్యక్షులు మారుతి గౌడ్, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సైపుద్దీన్, రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, అనం తపూర్ పార్లమెంట్ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పో తుల లక్ష్మి నరసింహులు, ముస్లిం మైనార్టీ పార్లమెంట్ ఉపా ధ్యక్షుడు గౌస్ పిర, టిఎన్‌టియుసి పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వన్నూరుస్వామి, నగర బిసి సెల్ అధ్యక్షులు గోపాల్‌గౌడ్, నగర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి వడ్డే సుంకన్న, నగర టిఎన్‌టియుసి అధ్యక్షులు పూల బాషా, రుద్రంపేట అధ్యక్షుడు ఎస్ ఎం బాషా, 8వ డివిజన్ ప్రధాన కార్యదర్శి బోయ కుళ్లా యప్ప తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధిగా మేదర చంద్రను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

# డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిఫల్ సుబ్బరాయుడు

పామిడి, సెప్టెంబర్ 07 ప్రభాతవార్త

నేటి సమాజంలో మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జరుగుతున్న డిజిటల్ లావాదేవీల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనావుందని ఎస్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సి ఫల్ సుబ్బరాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఆర్ డిగ్రీ కళాశాల నందు బుధవారం గుత్తి కోట పరిరక్షణ సమితి ఆద్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహణ సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా విద్య తోనే దేశాభివృద్ధి చెందుతుందని అందువల్ల మీరంతా అధ్యాపకులు బోదిస్తున్న విద్యను క్రమశిక్షణతో ఆలకించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటూనే సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ప్రపంచం యావత్తు శాస్త్ర సాంకేతిక రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో మీరంతా పోటీ తత్వాన్ని అలవర్చుకుని అభివృద్ధిని సాధించాలన్నారు. ఆన్‌లైన్‌లో అనేక రుణయాఫ్‌లు పుట్టగొడు గుల్లా పుట్టుకొస్తున్నాయని కొంతమంది అక్రమార్కులు డబ్బును బదిలీ చేసినట్లు మెసేజ్‌లను పంపిస్తూ మానశికంగా వేధింపుకు గురిచేస్తున్నారని అందు వల్ల విద్యార్థులు డిజిటల్ లావాదేవీ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు తావివ్వవ ద్దని తెలియజేశారు. అనంతరం యువజన సమితి కన్వీ నర్ జగదీష్ తన సెల్‌పోన్‌లో డబ్బులు లావాదేవీలు జరిగినట్లు చూపించే వ్యవహారాన్ని ప్రదర్శనాత్మకంగా చూపించారు. ఈకార్యక్రమంలో అధ్యా పకు లు జగన్, సైఫాజ్, సమితి సభ్యులు లక్ష్మేష్, రెహామాన్, విద్యా ర్థినీ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.



డిజిటల్ లావాదేవీలపై అవగాహణ కల్పిస్తున్న దృశ్యం

# హరిత నగరంగా అనంతను తీర్చి దిద్దుదాం - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

హరిత నగరంగా అనంతను తీర్చి దిద్దుదామని నగర మేయర్ మహ్మద్ వసీం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్వచ్ఛమైన గాలి దినోత్సవాన్ని పురస్క రించుకుని బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మ హ్మాద్ వసీం మాట్లాడుతూ.. పర్యావరణాన్ని రక్షించాల్సి న బాధ్యత మనందరిపై ఉందన్నారు. నగరంలో పర్యవరణాన్ని రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా నగరంలో చెట్ల పెంపకాన్ని పెద్ద ఎత్తున చేపట్టడంతోపాటు వాటి సంరక్షణకు కృషి చేస్తున్నామ న్నారు. అదే విధంగా కాలుష్యాన్ని నివారించడానికి వర్టికల్ గార్డెన్‌ను నగరంలోని బళ్లారి బైపాస్‌లో ఇప్పటికే ఏర్పాటు చేశాని, రాంనగర్ బ్రిడ్జి కింద కూడా త్వరలోనే పనులు ప్రారం భిస్తామని మేయర్ పేర్కొన్నారు. నగర ప్రజలు కూడా నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు సహకరం చాలని మేయర్ వసీం కోరారు. కార్యక్రమంలో పలువురు కార్పొరే టర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న మేయర్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# అంగన్‌వాడీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి - సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ అంగన్‌వాడీ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ ఉమా శంకరమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకునేవారు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులు వివాహితులు, స్థానికంగా నివాసం ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామం స్థానికులై ఉండాలన్నారు. జులై 1వ తేదికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లోగల వారు 21 సంవత్సరాలు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారు కూడా అర్హులే. రూల్ ఆఫ్ రిజర్వేషన్లుకూడా కేంద్రాల వారీగా ప్రాజెక్టు కార్యాలయంలో నోటీసు బోర్డులో ఉంచామన్నారు. శింగనమల మండల పరిధిలో నల్లపరెడ్డిపల్లి అంగన్‌వాడీ హెల్పర్, బిహెచ్ కేటగిరి, కల్లుమడి-1 అంగన్‌వాడీ హెల్పర్ బిసి-సి, ఏఎస్ఆర్ కాలనీ-1 హెల్పర్ బిసి(ఇ), ముంటిమడుగు హెల్పర్ బిసి(డి), కొరివిపల్లి హెల్పర్ (ఓసి), ఉయ్యాలకుంట-2 హెల్పర్ (బిసి-ఇ), కల్లుమడి-2 హెల్పర్ బిసి(ఎ), గార్లదిన్నె-2 హెల్పర్ (ఓసి) ఓల్డ్ కల్లూరు-1 హెల్పర్ ఎస్సీ, పి.జలాలపురం హెల్పర్ (ఓసి), కె.చదల్ల హెల్పర్ (బిసి-బి), ఉయ్యాల కుంట-3 హెల్పర్ బిసి(డి), మద్దలపల్లి అంగన్‌వాడీ వర్కర్ లోకోమేటరి డిజాబులిటీ, మదిరేపల్లి అంగన్‌వాడీ వర్కర్ లోకోమేటరి డిజాబులిటీ, నడిం పల్లి మినీ అంగన్ వాడీ వర్కర్ ఎస్టీ ఖాళీగా ఉన్నాయని, అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు గెజిటెడ్ అధికారితో ధృవీకరణ జత పరచాలన్నారు.



ఉమా శంకరమ్మ

# సెంట్రింగ్ సామాగ్రి దొంగలను పట్టుకోండి - డిఎస్పీకి వినతించిన బాధితులు

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

స్వయం కృషితో బతుకుతున్న సెంట్రింగ్ కార్మికులకు న్యాయం చేయాలని సెంట్రింగ్ వర్కర్స్ గౌరవ సలహాదారుడు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి భవన నిర్మాణం సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పూల మాల వేసి అనంతరం డిఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి నగర డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులుకి సమస్యలతో కూడిన వినతి అందజేశారు. అనంతరం సాకే హరితోపాటు యూనియన్ నాయకులు పసలూరు కుమార్, జిలాన్, దాదా ఖలందర్; బాబావలి, అయ్యాలి, దేవేంద్రలు మాట్లాడుతూ.. కరువు జిల్లాలో కష్టాన్ని నమ్ముకుని బతుకుతున్న మా సెంట్రింగ్ సామాజిగ్రిని దొం గల భారి నుంచి కాపాడాలని కోరారు. ఇప్పటి దాకా 30 లక్షల సామాన్లు చోరికి గురైనట్లు వాపోయారు. డిఎస్పీ స్పందిస్తూ త్వరలోనే గుజిరీ వ్యాపారస్తులను సమావేశ పరిచి జాగ్రత్తలు సూచిస్తామన్నారు. వినకుంటే పరిణామాలు వేరుగా ఉంటాయని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింటమాను శ్రీరామ్, చీమల నాగేపల్లి ఓబులేసు, సురేందర్, అబ్బు, లోకేష్, షఫి, లింగారెడ్డి, హరికృష్ణ నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



డిఎస్పీకి వినతిపత్రం అంజదేస్తున్న సెంట్రింగ్ వర్కర్స్

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

## - దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామలకు మహర్ధశ

## - వైకాపా ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఎస్టీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి చెందుతుందని, నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామలకు నేడు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నాయని ఆయన పేర్కొన్నారు. శింగనమల నుంచి గార్లదిన్నె వరకు తారు రోడ్డు నిర్మాణం, నాయినవారి పల్లి గ్రామానికి రోడ్డునిర్మాణం, ఇరువెం దుల గ్రామా నికి తారు రోడ్డు నిర్మాణం, శింగనమల నుంచి మరువ కొమ్మ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం లాం టి ఎన్నో గ్రామాలకు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేసుకున్నారని, అంతేకా కుండా భవిష్యత్తులో శింగనమల మరు వ వద్ద నుంచి ఆర్టిసి బస్టాండ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, మరువకొమ్మ వద్ద డా.బిఆర్. అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నిర్మి స్తున్నట్లు, మరువు పారుతున్న ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణానికి కూడా చర్యలు చేపడుతున్నారని, అనునిత్యం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి నియోజకవర్గ అభి వృద్ధికి తలపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



ఎం.రవికుమార్ నాయక్

### జగనన్న విద్యా వతి దీవెన ఉపకార వేతనముల కోసం రెన్యూవల్ సేవలు ప్రారంభం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నవరత్నాలలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థులను 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించి రెన్యూవల్ (పున:నవీనీకరణ) చేయుటకు కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానభూమి లాగిన్‌లో నూతన సేవలు కల్పించడము జరిగిందని సాంఘీక సంక్షేమ శాఖ ఇన్‌చార్జి డిడి దామోదర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఇందుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ శాఖ సంచాలకుల వారు విడుదల చేసిన మార్గదర్శకాల కాపీని ప్రిన్సిపాళ్లకు జ్ఞానభూమి వాట్సాప్ గ్రూప్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. కావున ఈ సేవలను వినియోగించుకుని ఈ నెల 30లోగా అర్హులైన విద్యార్థుల రెన్యూవల్ రిజిస్ట్రార్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. లేని పక్షంలో రెన్యూవల్ సేవలు నిలిపేస్తారన్నారు. ఆ తర్వాత విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన విద్యార్థి నష్టపోతే అందుకు కళాశాల యాజమాన్యము, అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే బోధన సిబ్బంది వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ జ్ఞానభూమి లాగిన్ లో స్టాఫ్ ఎంట్రిఫార్మ్‌లో నమోదు చేయాలన్నారు.

### జిల్లాలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జిల్లాలో నదులు, చెరువులు, కుంటలు, వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలు, పైతట్టు ప్రాంతాల నుంచి వరద నీరు అధికంగా వస్తుండటంతో ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు, చెరువులు, కుంటలు, వాగులు, ప్రాజెక్టుల లో చేపలు పట్టేందుకు వెళ్లరాదన్నారు. ఏదైనా ఇబ్బంది కలిగితే వెంటనే జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కంట్రోల్ రూం 08554-275333 నెంబర్‌కు లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

# కమ్యునికేషన్ సిఐ సేవలు బేష్

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం నంఉచి కడప జిల్లాకు బదిలీపై వెళ్తున్న పోలీస్ కమ్యుని కేషన్ సిఐ వెంకటరమణను జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి చేతుల మీదుగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో సత్కరించారు. అనంతపురం జిల్లా పోలీసు శాఖకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసు కున్నారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, ఆర్ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, కమ్యునికేషన్ ఎస్సై మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కమ్యునికేషన్ సిఐ వెంకటరమణను సత్కరిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

### నాటుసారా జోలికెళ్లకుండా ప్రజల్లో అవగావన తీసుకురండి - సెబ్ అదనపు ఎస్పీ జె.రాంమోహనరావు

అనంతపురం క్రైం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నాటుసారా జోలికెళ్లకుండా ప్రజల్లో అవగావన తీసుకురావాలని సెబ్ అదనపు ఎస్పీ జె.రామ్మోహానరావు ఆదేశించారు. జిల్లా ఎ స్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో సెబ్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర రాష్ట్రాల లిక్కర్, ఏపి లిక్కర్, నాటుసారా, ఇసుక, గేమింగ్ కేసులపై స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో నాటుసారా ప్రభావం బాగా తగ్గుముఖం పట్టిందని, అయిన్పటికీ నిఘ్యా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ వెంకటేశ్వర్లు, ఎస్బీఐ బ్యాంకు అధికారులు, జిల్లాలోని సెబ్ సిఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

### రామాయణ,భారత, భాగవతాలు- వ్యక్తి వికాసంపై జాతీయ వెబినార్

#### - ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి - ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ఎస్కేయూ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

సాహిత్య భారతీ, అనం తపురం, పతికి రాజ్యలక్ష్మి ఫౌండే షన్, అనంతపురం సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ అంతర్జాల సదస్సు-2022 సెప్టెంబర్ 8, 9వ తేదిలలో నిర్వహిస్తున్నారు. వెబినార్ సెషన్స్, ఆహ్వాన ప్రతులను ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఆన్‌లైన్ ద్వారా నిర్వహించనున్న ఈ జాతీయ వెబినార్‌కు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య కె.హేమచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజ రు కానున్నారు. వెబినార్ డైరెక్టర్ డా.బత్తల అశోక్‌కుమార్, నిర్వహణ సభ్యులు డా.టి.యుగంధర్, డా.హెచ్. తిరుపాల్ అమరావతిలో ఆయనకు కలిసి వెబినార్ ఆహ్వాన పత్రికను అందజేశారు.

### సాయిట్రస్టు ఆధ్వర్యంలో 6 మంది ఆత్మబంధువులకు అంతిమ సంస్కారాలు





అంతిమ సంస్కారాలు నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం కలక్టరేట్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

సాయిట్రస్టు ఆధ్వర యంలో వివిధ సందర్భాలలో మృతి చెందినటువంటి ఆరుగురు ఆత్మబంధువులకు అన్ని తామై అంతిమ సంస్కారాలు నిర్వహిం చి మానవత్వం చాటుకుంది. సాయిట్రస్టు వివరాల్లోకి వెళితే.. ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనాతో బాధపడుతూ చికిత్స తీసుకుంటూ ఈ నెల 3వ తేది మృతి చెందినటువంటి తాడిమర్రికి చెందిన హుస్సేన్ సన్‌ఆఫ్ దస్తగిరి, యల్లనూరు మండలం చింతకాయ మండ గ్రామానికి చెందిన సావిత్రి, అనంతపురంకు చెందిన శంకర్, ఆసుపత్రి ఆవరణంలో మృతిచెందిన మరోవ్యక్తి, కోవూరు నగర్‌కు చెందిన పేద బ్రాహ్మణ మహిళకు, సంగమేశ్ నగర్‌కు చెందిన బ్రాహ్మణ వృద్ధుడికి సాయి ట్రస్టు ఆధ్వర్యంలో ఆరో రోడ్డులోని హరిశ్చంద్రఘాట్‌లో, మార్కెట్‌యార్డు వద్దగల హరిశ్చంద్రఘాట్‌లో సాయిట్ర స్టు సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సంస్థ సభ్యులు నారాయణనాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

06ATP07.qxd:06ATP07.qxd 08/09/22 11:07 PM Page 1



# విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించడమే కియా లక్ష్యం

## - లైబ్రేరీ బ్లాక్ నిర్మాణానికి కియా సహకారం - కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్డాంగ్‌లీ - కియా సేవలు అభినందనీయం : సబ్ కలెక్టర్ నవీన్ - లైబ్రరీ భవన నిర్మాణంకు శంకుస్థాపన



భూమి పూజ చేస్తున్న సబ్ కలెక్టర్



మాట్లాడుతున్న కియా ప్రతినిధి

పెనుకొండ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

విద్యార్థుల పరిజ్ఞానాన్ని పెంపొందించడమే కియా లక్ష్య మని కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్ డాంగ్‌లీ పేర్కొన్నారు. బుధవారం పరిటాల శ్రీరాములు ప్రభు త్వ డిగ్రీ కళాశాలలో సిఎస్ఆర్‌లో భాగంగా రూ.80 లక్షలతో లైబ్రురీ భవన నిర్మాణంకు శంకుస్థాపన కార్యక్ర మం కియా ఇండియా ప్రతినిధులు చేపట్టారు. ఈ కార్యక్ర మానికి సబ్ కలెక్టర్ నవీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రు. ముందుగా భవన నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడు తూ.. కియా పరిశ్రమ స్థాపించి మూడేళ్ల కాలంలో ప్రపంచ ంలోనే కార్ల ఉత్ప త్తిలో నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు కారణం కియా కారులో బిల్డ్ క్వాలిటీ ఉండటమే అన్నారు. కియా పరిశ్రమ సిఎస్ఆర్ పథకంలో భాగ ంగా ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులు చేపట్ట డం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి గురు వులకు కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకా ంక్షించారు. గబ్డాంగ్‌లీ మాట్లాడుతూ.. కియా ఇండియా పెనుకొండలో లైబ్రరీ నిర్మాణం చేపట్టి విద్యార్థులకు మద్దతుని ఇస్తుందన్నారు. లైబ్రురీ భవన నిర్మాణంతోపాటు ప్రాతమిక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామ ని, అందుకోసం రూ.80 లక్షలు నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పెనుకొండ, రొద్దం, సో మందేపల్లి కొత్తచెరువుతోపాటు వివిధ రెవెన్యూ మండలాల్లోని 83 గ్రామాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో లబ్ధి పొందనున్నారన్నారు. భవిష్యత్తులో స్థానిక కమ్యునిటీల అభివృద్ధి కోసం కియా ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమా లు కొనసాగిస్తుందన్నారు. ఇప్పటి వరకు సిఎస్ఆర్ కార్యక్రమం లోగుట్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరికరాలు, డే కేర్ షెల్టర్ స్థానిక అభి వృద్ధి కోసం రూ.3 లక్షలు నిధులు ఖర్చు చేశామన్నారు. ఈ కార్య క్రమంలో లీగల్ హెచ్ఒడి యోంగిల్, ఐఅండ్ పిఆర్ హెచ్ఒడి బైంగి హాన్, తహాశీల్దార్ స్వర్ణలత, నగర పంచాయితీ కమిషనర్ వంశీకృష్ణ, భార్గవి, కళాశాల ప్రిన్సి పాల్ రమేష్‌రెడ్డి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైత భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## - పంట నమోదు ప్రక్రియ పకడ్బందిగా చేయాలి - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ



రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

రాయదుర్గం, సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త)

రాయదుర్గం మండలం 74 ఉడేగోళం గ్రామంలోని రైతు భరోసా కేంద్రా న్ని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ బుధవారం తనిఖీ చేసి పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. మండలం నందు మొత్తం సాధారణ సాగు విస్తీ ర్ణం 41,265 ఎకరాలు ఉండగా ఇందులో 32,441 ఎకరాలను ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయడం జరిగిందని మొత్తంగా 80 శాతం పూర్తి యిందని , మిగిలిన 20 శాతం ఈనెల 10 వ తేదీ లోపు పూర్తి చేస్తామని అదే విధంగా పిఎం కిసాన్ ఈకేవైసీకి సంబంధించి మొత్తం రూతులు 8927 మంది ఉండగా 6098 మంది రైతులు ఈకేవైసీ పూర్తియిందని మొత ంగా 69 శాతం పూర్తి చేశామని మిగిలిన2829 మంది రైతులకు సంబంధించి ఈకేవై సీని పూర్తి చేస్తామని అధికా రులు కలెక్టర్‌కు వివరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర నాగలక్ష్మీ మాట్లాడు తూ ఈనెల 15వ తేదీలోపు పూర్తి చేయాల ని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మండల తహాశీల్దార్ ఎంపీడీవో ఉడేగోళం పంచాయతీ సెక్రటరి గ్రామ సర్పంచ్ వెటర్నరీ డాక్టర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మాదవ్ డర్టీ ఫిక్చర్‌పై .. వైసీపీ డర్టీ పాలిటిక్స్ - మాజి మంత్రి కాలవ శ్రీనివాసులు



కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త)

హిందూపురం ఎంపీ గోరంట్ల మాదవ్ డర్టీ ఫిక్చర్ ఉదంతంలో నిజాలు నిగ్గు తేల్చకుండా జగన్ ప్రభుత్వం సిగ్గుగా వ్యవహారిస్తోందని మాజీ మంత్రి టిడిపి పొల్యూట్ బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు విమర్శించారు. బుదవారం రాయదుర్గంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎంపి మాధవ్ న్యూడ్ వీడియో వ్యవహారంపై రా ష్ట్రంలో న్యూడ వీడియాఓ వ్యవహారంపై రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు, , ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, మహిళలు పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశారు. బాధ్యయుతమైన ఎంపి పదవిలో మాదవ్ అసహ్యకరమైన న్యూడ్ వీడియోతో పట్టుబడితే పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. నైతిక బాధ్యత వమించాలన్న ఆలోచన ఉంటే వెంటనే పార్ల మెంట్ సభ్యత్వానికి మాధవ్ రాజీనామా చేయాలన్నారు. ఇవేవీ చేయ కుండా జగన్ సర్కార్ కాలయాపన చేస్తోందన్నారు. న్యూడ్ వీడియోలో ఉన్నది గోర ంట్ల మాధవా ? కాదా ? అన్న దానిపై ఎందుకు విచారణ చేయలేదని కాలవ నిలదీశారు. స్వయంగా జిల్లా ఎస్పీ పక్కిరప్ప వైసీపీ సర్కార్ తప్పుడు స్టేట్ మెంట్ ఇప్పించిందన్నారు. నెల రోజుల తరువాత తీరిగ్గా ఎంపి. మాధవ్ సి.ఐ డికి ఫిర్యాదు చేయడంలో అంత్యర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి హోం మంత్రి వనిత ఇరువురు మాధవ్ న్యూడ్ వీడియోను ఫొరెన్సిక్ ల్యాబ్‌కు పంపిచ్చామని మీడియా ముందు చెప్పినా, ఇంత వరకు ఎందుకు సదరు నివేది కను బయటపెట్టలేదని ప్రశ్నించారు. మాధవ్ డర్టీ ఫిక్చర్ ను పరిశీలించిన అమెరికాలోని ప్రైవేట్ ఫోరెన్సిక్ నిపుణులు ఆ న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపీ మాధవ్ అని స్పష్టంగా తేల్చి చెప్పారన్నారు. మాధవ్ తన న్యూడ్ వీడియోపై సి.ఐ.డి కి ఫిర్యాదు చేయకముందే సిఐడి చీఫ్ సునీల్‌కుమార్ ఎందుకు మీడియా ముందుకు వ చ్చి వివరణ ఇచ్చారన్నారు. న్యూడ్ వీడియోలో ఉన్నది ఎంపి గోరట్ల మాధ వ్ కాదనీ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు చెప్పడం లేదని కాలవ శ్రీనివాసులు సూటిగా ప్రశ్నించారు. పచ్చి నిజాన్ని దాచి నగ్న సతా ్యన్ని స మాధి చేసి ప్రతి పక్షాలపై బురద జల్లే ప్రయత్నం వైసీపీ సర్కార్ చేస్తోంద ని మండిపడ్డారు. ఇప్పటికైనా గోరంట్ల మాదవ్‌ను సస్పెండ్ చేసి న్యూడ్ వీడి యో సంఘటనపై సిబిఐ విచారణ జరిపించాలని కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి - ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

కదిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : అర్హులైన లబ్ధిదారుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో మున్సిపల్ పరిధిలోని సైదాపురం సచివాల య పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు మంగళ హారతు లతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సైదా పురంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డులు, డ్రైన్‌లు వేయించాలని ప్రజలు కోరగా మున్సిపల్ ఇంజనీర్‌ను పిలిచి వాటికి సంబందించిన ఎస్టిమేట్‌లు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అదనంగా విద్యుత్ స్థంబాలు కావా లని అలాగే విద్యుత్ లైన్ మార్పు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సత్వరం అవి మార్పు చేయాలని విద్యుత్ శాఖ ఇంజనీర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైదాపురం కౌన్సిలర్ శివ మ్మ ఆధ్వర ్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహి స్తున్నా మన్నారు. వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు లబ్ధిదారుల ఇళ్లవద్దకే చేరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇదే సందర్భంలో వార్డు ప్రజలు తమకు డ్రైనేజి కాలువలు తమ వార్డులో నిర్మించలేదని ఎమ్మెల్యేను అడ్డుకున్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ కార్యక్రమాలకు భంగం కలిగిస్తే సమస్యలు తీరవని నచ్చచేప్పే ందుక ప్రయత్నించారు. అయితే వార్డు ప్రజలు ఎమ్మెల్యేతో తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగారు. చివరకు పోలీసుల జోక్యంతో కార్యక్రమాన్ని యథావి దిగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పరికి నజిమున్ని సాసాదిక్, వైస్ చైర్మెన్‌లు కొమ్ము గంగాదేవి, రాజశేఖర్‌రెడి , కమీషనర్ శ్రీహరిబాబు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రమేష్‌రెడ్డి, పరికి సాది క్, వాల్మీకి అనిల్‌కుమా ర్‌రెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్, టెంపుల్ కమిటీ చైర్మెన్ గోపా లక్రిష్ణ, మాజీ కౌన్సిలర్ మురళి, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వైకాపా నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపి డా.తలారి రంగయ్య కృషితో ఇమాంపురంలో ఆగనున్న రైళ్లు



ఎంపి తలారి రంగయ్య

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని కల్లూరు సెక్షన్‌లోని ఇమాంపురం రైల్వే స్టేషన్‌లో ఈ నెల 9వ తేది నుంచి ప్యాసింజర్ రైళ్లు ఆపుతున్నట్లు డివిజన్ అధికారులు తెలిపారు. కరోనా కారణంగా అధికారులు ఈ స్టేషన్‌లో రెండు సంవత్సరాల నుంచి రైళ్లను నిలపడం లేదు. దీంతో విద్యార్థులు గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అనం తపురం పార్లమెంట్ సభ్యులు డా.తలారి రంగయ్య డివిజన్ మేనేజర్‌కి లేఖ రాసి ఈ నెల 9వ తేది నుంచి ఆ గ్రామంలో రైళ్లు ఆపేందుకు కృషి చేశారు. అందుకు ఎంపి డా.తలారి రంగయ్యకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

# రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసిన ఏఓ చిన్నమ్మ

శింగనమల, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని చక్రాయుపేట, పెరవలి రైతు భరోసా కేంద్రాలను బుధవారం ఏఓ చిన్నమ్మ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పిఎం కిసాన్, రైతు భరోసా, ఈ క్రాప్ బుకింగ్, ఫెర్టిలైజర్స్ సేల్స్‌ను ఆమె పరి శీలించి భవిష్యత్తులో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని పథకాలు రైతులకు అందేలా ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయాలన్నారు. పిఎం కిసాన్, రైతు భరోసా క్రాప్ ఇన్సురెన్స్ అన్ని ప్రభుత్వం కల్పించే పథకాలు అర్హులైన రైతుల ందరికీ వచ్చేలా చూడాలని రైతు భరోసా సిబ్బందికి ఆమె ఆదేశించారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాల ఫలాలు - ఎమ్మెల్యే వైవిఆర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా అరు ్హలైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ఫలాలను వివక్షత లేకుండా నేరుగా అందిస్తు న్నామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 10వవార్డు పరిధిలో బుధవారం చైర్మన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్ రూపావతిరెడ్డి, ఎంపిపి విశాలాక్షి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అందచేస్తున్న ఫించన్లు, చేయూ త, రైతు భరోసా, విద్యాదీవెన, అమ్మఒడి, తదితర పథకాల గురించి ప్రజల కు వివరించారు. మరోదఫా ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలని ఆయ న కోరారు. కాగా పలువురు ప్రజలు తమకు ఫించన్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. బండగేరిలో ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్న మహి ళకు ఎమ్మెల్యే 10 వేల రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్ పీరా, మాజీ జెడ్ పిటిసి ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపిపి కోనా మురళీ ధర్‌రె డ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరద రాజులు, ఫారుక్, వెంక ట రమణ, సివి రంగారెడ్డి, బేడల వెంకట రాముడు, నిషాంత్ కుమార్‌రెడ్డి, భీమలింగ, దస్తగిరి, కొత్తపల్లి రంగయ్య, దాదు, జిల్లా నాయకులు బళ్లారి రాజ్‌కు మార్‌రెడ్డి, క్రషర్ మధు సూదన్‌రెడ్డి, రంగస్వామి, గోవర్ధన్‌రెడ్డి, రాజన్న, రమేష్‌రెడ్డి, మర్తాడ్ అన్న ర్, బ్రహ్మం ద్రకుమార్, విజయభాస్కర్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే గడపగడపకు మన ప్రభుత్వం

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ధర్మవరం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

.ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొ న్నారు. బుధవారం పట్టణంలోని 29వ వార్డు సుందరయ్య నగర్‌లో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొంతమంది ప్రజలు ఎల్ఈడి లైట్లు కావాలని, ఒక వీధిలో వాట ర్ సరిగా రావడం లేదని, డ్రైనేజీ తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునకు తెలియ జేశారు. స్పందన ఫిర్యాదులలో వచ్చిన వాటిని వెంటనే పరిష్కరిం చాలని అధికారులను వారు సూచించారు. ఇంటి పట్టాలు ఉన్న వారు వెను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ పెనుజూరు నాగరా జు, మాజీ వైస్ చైర్మన్ లు చందమూరి నారాయణ రెడ్డి, మాసపల్లి సాయి కుమార్, వైస్ ఆర్‌సీపీ నాయ కులు కేశవరెడ్డి, ఉడుముల రామ చంద్ర, సుభాన్‌బాషా, బాల్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బ ంది, శానిటరీ ఇన్స్‌పెక్ట ర్లు మహబూబ్ బాషా, కేశవ, మున్సిపల్ ఏఈ హారీష్ తదితరులు పాల్గొన్నారు.

# బిటిపి ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి



భైరవాని తిప్ప ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎస్పీ పక్కీరప్ప

గుమ్మఘట్ట, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

భైరవాని జలాశయాన్ని జిలా ్ల ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి బుధవారం పరిశీలించారు. జలాశయంలో నీటి మట్టం భారీగా పెరగడంతో జలాశయం పూర్తి సామర్థ్యం మేరకు వరద నీరు చేరడంతో దిగువకు 10 గేట్లు ద్వారా వెళ్తున్న సుమారు 65వేల క్యూసెక్కుల నీటి విడుదల చేసినట్లు ఇరిగేషన్ ఎస్సీ వివరాలు ఎస్పికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ.. ఎగువ ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో బిటిపిలో కి వస్తున్న వరద నీటిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీతోపాటు రాయదుర్గం రూరల్ సిఐ యుగంధర్, ఇరిగేపల్లి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి - స్పెషల్ ఆఫీసర్ కృష్ణారావు



మాట్లాడుతున్న స్పెష్షల్ ఆఫీసర్ కృష్ణారావు

రాప్తాడు, సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం స్పెషల్ ఆఫీసర్ కృష్ణారావు అధ్యక్షతన సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ కృష్ణారావు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి కారణాల చేత అయినా పేదల నిర్మాణం నిలిచి ఉంటే వారికి అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎంపీడీవో సాల్మన్ రాజ్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బయో మెట్రిక్ అటెండెన్స్ తప్పని సరిగ్గా వేయాలని యూనిఫామ్ డ్రెస్ కోడ్ పాటించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలని అలాగే గ్రామాలలో ఉన్న సచివాల యాలు ఆర్‌బి.కె హెల్త్ క్లినిక్ నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీవోఆర్డీ మాదవి, పంచాయతీ ఏఈ ఓబుల్‌దాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ. ఎంఈఓ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకుస్తాం

## - నగర మేయర్ మహ్మాద్ వసీం



అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న మేయర్

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

నగరంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు నగర మేయర్ మహ్మాద్ వసీం పేర్కొన్నా రు. గనరంలోని గంగానగర్‌లో బుధవారం మేయర్ వసీం స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. స్థానికంగా అందుతున్న వైద్య సేవలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా పనిచేస్తున్న వైద్యాధికారి రిజైన్ చేసి వెళ్లిపోయారని సిబ్బంది మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందిచిన మేయర్ జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో అక్కడి నుంచి మాట్లాడి పేదలు ఎక్కువగా నివసించే ప్రాంతంలో వైద్యాధికారి లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని త్వరితగతిన వైద్యాధికారిని నియమించాలని సూచించారు. అదే విధంగా ముక్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్‌లను బలోపేతంచేయడంలో భాగంగా స్థానిక అర్బన్ హెల్త్ సెంటర్‌కు సరఫరా చేసిన అత్యాధునిక వైద్య సామాగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మునిశేఖర్, శేఖర్‌బాబు, శ్రీనివాసులు, అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ఆరోగ్యంలో కీళ్లే కీలకం - కిమ్స్ సవేరా డాక్టర్ శ్రీలత



డా.శ్రీలత

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మానవుని ఆరోగ్యంలో కీళ్లు ఎంతో కీలకమని కిమ్స్ సవేరా ఫిజియో థెరపిస్ట్ డా.శ్రీలత పేర్కొన్నారు. అంతర్జాతీయ ఫిజియోథెరఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కిమ్స్ సవేరా ఆధ్వర్యంలో ఫిజియోథెరఫిపై అవగాహన కల్పిస్తూ డా.శ్రీలత ఒక పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషికి ఆహారంతోపాటు వ్యాయామం కూడా ఎంతో ముఖ్యమైనదన్నారు. మారుతున్న జీవన శైలిలో వ్యాయామంపై ప్రజ ల్లో అవగాహన లేకుండా పోతోందని ఇలాంటి సందర్భంలో ప్రతి యేడాది సెప్టెంబర్ 8న అంతర్జాతీయ ఫిజియోథెరఫి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నా రన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది ఆస్టియా ఆర్థోరైటిస్ (కీళ్ల వాధిగా ప్రపంచ వ్యాప్తింగా దృష్టి )సారించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికీ కీళ్ల వ్యాధిపట్ల అవగాహణ కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని ప్రపంచ వ్యాప్తం గా నిర్వహించడం జరుగుతోంద న్నారు. ప్రధానంగా కోవిడ్ తర్వాత ప్రజలలో అనేక సమస్యలు తలెత్తుతు న్నాయని, ఇందులో ప్రధానంగా కీళ్ల సంబంధిత అంశాలే అత్యధికంగా ఉంటు న్నాయ న్నారు. ప్రతి ఒక్కరూ దుష్పరి మాణాల పట్ల అవగాహన కలిగి ఉండి వాటి నివారణ పట్ల జాగ్రత్తలు పాటిం చాలని ఈ సందర్భంగా డా.శ్రీలత సూచించారు.

# శభాష్.. పృధ్వీరాజ్

## జాతీయ స్థాయికి ఎదగాలి - ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే

రాప్తాడు, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

జపాన్‌లో ఆగస్టు 26 నంుచి ఈనెల 6వతేదీ వరకు జరిగిన ఆసియా సాఫ్ట బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు పృధ్వీరాజ్, భరత్‌చంద్ర లను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అభినందించి జాతీయ స్థాయికి ఎదుగాలని ఆకాంక్షించారు.

# గేట్స్‌లో క్యాంపస్ డ్రైవ్



గేట్స్ డైరెక్టర్ వాణి

గుత్తి, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

గుత్తి శివారులోని గేట్స్ ఇంజనీ రింగ్ కళాశాలలో హెచ్‌సిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యోగాల ఎంపికకై క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వికె వాణి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ 2020, 21, 22 సంవత్సరాల్లో 65 శాతంతో ఉత్తీర్ణులైన బిటెక్, ఎంసిఎ విద్యార్థులు ఇందుకు అర్హులన్నారు. 14 జరగనున్న క్యాంపస్ మేళాకు అర్హులైన వారు ఈ నెల 9లోగా గేట్స్ కళాశాల వెబ్‌సైట్‌లో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

# పచ్చని చెట్లు పెంచుదాం.... పర్యారణాన్ని కాపాడుదాం



మొక్కల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాప్తాడు, సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త) ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గర రెండు మొక్కలు నాటుకోవాలని అప్పుడే స్వచ్ఛమైన గాలి వస్తుందని దీంతో మనమందరం ఆరోగ్యంగా ఉంటామని ఏఎన్ఎం నాగమ్మ పేర్కొన్నారు. బుధవారం రాప్తాడు మండలంలోని జి. కొత్తపల్లి గాండ్ల పర్తి గ్రామాలలో 3వ అంతర్జాతీయ వాతావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి రెండు గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటుదాం పర్యావ ణాన్ని కాపాడుదాం స్వచ్ఛమై గాలి ఆరోగ్యంతోపాటు ఆయ్యూషును పెంచుకుందామని నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. రోడ్డుకు ఇరువైపులా ఖాళీ స్థలాల్లో పచ్చని మొక్కలు నాటి సంరక్షించుకుని పర్యావరణ పరిక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు పచ్చదనం పెంపుకోసం మొక్కల పెంపకం కోసం సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ, బి. నరేష్ పంచాయతీ సెక్రటరీలు రేఖ, శారద విజయ్ కుమార్ మాజీ డీలర్ చిన్న కృష్ణారెడ్డి, ఆశా కార్యకర్తలు విజయలక్ష్మీ, ఓబులమమ, అంగన్‌వాడీ టీచర్లు మల్లేశ్వరి, విజయలక్ష్మీ, సరస్వతి ఉపాధ్యాయులు సురేస్ ఎంఎల్ హెచ్‌పి అర్చన తదితరులు పాల్గొన్నారు.